ధర్మపురి : ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి/ధర్మపురి రూరల్, జనవరి 2: ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం పేద ప్రజల ఆర్థిక స్వావలంబన కోసం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వంద రోజుల్లో ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు చేస్తామని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. దమ్మన్నపేట గ్రామంలోని వీరభద్రేశ్వర స్వామివారి ఆలయంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజలు చేశారు. అనంతరం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు లక్ష్మణ్‌కుమార్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ధర్మపురి మున్సిపల్ 11వ వార్డు సభ్యుడు జక్కు పద్మ-రవీందర్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బత్తిని అరు ణ, గ్రామ సర్పంచ్ కొండపెల్లి లక్ష్మి, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, సతీశ్, మల్లేశ్, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నామాపూర్‌లో ..

పెగడపల్లి, జనవరి 2: నామాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శోభ-సురేందర్‌రెడ్డి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు లక్ష్మీనారాయణ, వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ ఎంఏ ఫారూఖ్, ఎంపీవో మహేందర్, ఎస్ఐ సతీశ్, సర్పంచులు కరుణాకర్‌రెడ్డి, సులోచన, ఎంపీటీసీలు రవీందర్, సుప్రియ, రజిత, ఉపసర్పంచులు సంతోష్, రాజశేఖర్, మధుకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా..

పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం కమలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు విప్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బుగ్గారపు హరీశ్, ఆసం శ్రీనివాస్, గొల్లపెల్లి గణేశ్, శైలజ, రేణుక, సూర్యతేజ ఉన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జాము నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలో బారులు తీరారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. – మల్యాల, జనవరి 2

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- కోరుట్ల, అయిలాపూర్‌లో ప్రజా పాలన దరఖాస్తు కేంద్రం పరిశీలన

కోరుట్ల : 'ప్రజా పాలన'లో మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల కలెక్టరేట్/కోరుట్ల/కోరుట్ల రూరల్, జనవరి 2: ప్రజా పాలన దరఖాస్తు ఫారాల స్వీకరణ కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్, అయిలాపూర్ గ్రామంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. అలాగే జగిత్యాల రూరల్ మండలంలోని హస్నాబాద్, మేడిపెల్లి మండలంలోని వల్లంపల్లిలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మంగళవారం పరిశీలించారు. కోరుట్లలో ఈ సందర్భంగా దరఖాస్తు ఫారాల స్వీకరణపై అధికారులతో సమీక్షించారు. కేంద్రాల వద్ద ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రతి ఇంటికీ ప్రభుత్వమే ఉచితంగా దరఖాస్తు ఫారాలను అందిస్తుందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలన్నారు. ఇప్పటి వరకు లక్షా 30వేల దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందించామన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలోనే కాకుండా ఈ నెల 6 వరకు స్థానిక పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఇచ్చిన దరఖాస్తుకు రసీదు పొందాలని దరఖాస్తు దారులకు తెలిపారు. దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్ లో పొందుపరిచి లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు పట్టణంలోని 18 వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు ఫారాల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య పరిశీలించారు. కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డీఈఈ అభినయ్, టీపీఎస్ ప్రవీణ్‌కుమార్, డీపీవో దేవరాజ్, మైనింగ్ ఏడీ విజయ్‌కుమార్ రాథోడ్, ఆర్ అండ్‌బీ ఈఈ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, మండలాల ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు

బైపాస్ రోడ్డును విరమించుకోవాలి

- భూమి కోల్పోతున్న రైతుల ఆందోళన
- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయింపు

మెట్‌పల్లి, జనవరి 2: జాతీయ రహదారి 63కు సంబంధించి మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల మీదుగా చేపడుతున్న బై పాస్ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే విరమించుకోవాలని భూములు కోల్పోతున్న వెల్లుల్ల, బండలింగాపూర్, చౌలమద్ది, పెద్దాపూర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. సర్వే ను వెంటనే నిలిపివేయాలని, బైపాస్ రోడ్డు నిర్మాణం వల్ల తమ భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నోటీసులు అతికించినప్పుడు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ సంబంధిత అధికారులు త మ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా నేరుగా సర్వే చేయించడం దారుణమన్నారు. బైపాస్ రోడ్డును రద్దు చేసి తక్షణమే సర్వే పనులు ఆపాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఆర్డీవో మధుకు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ రైతు నాయకులు మురళీధర్‌రెడ్డి, సార్ల శ్రీనివాస్, ప్రవీణ్, ఇట్టెడి లక్ష్మి, చిన్నగంగారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల, జనవరి 2: తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు కనక చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగావీ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పీ తిరుపతి, కోశాధికారిగా సీహెచ్ నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నంచర్ల రాజేశ్, రాష్ట్ర కార్యదర్శిగా ఎం విజేందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెగడపల్లి పీహెచ్‌సీ తనిఖీ

పెగడపల్లి, జనవరి 2: మండల కేంద్రంలోని వైద్యారోగ్య కేంద్రాన్ని మంగళవారం డీఎంహెచ్‌వో పుప్పాల శ్రీధర్ మంగళవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి నరేశ్, వైద్య సిబ్బంది శ్రీనివాస్, తార పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న టీఎన్జీవోలు

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు టీఎన్జీవోల శుభాకాంక్షలు

జగిత్యాల టౌన్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డిని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సాహెద్‌బాబు, రాజేందర్, రాజేశం, మధుకర్, శ్రీనివాస్, సాదుల్లా, మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

బోర్నపల్లిలో కాలిపోయిన కొట్టంను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్, జనవరి 2: ప్రజా పాలన అభయ హస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. భూపతిపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం బోర్నపల్లి గ్రామానికి చెందిన భారతపు లక్ష్మీనర్సయ్య కొట్టం ఇటీవల కాలిపోవడంతో అతడి కుటుంబాన్ని ఎమ్మెల్సీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్సీ అధికారులతో మాట్లాడి ఆర్థిక సహాయంతో పాటు ఇల్లు మంజూరు చేయాలనీ సూచించారు. అలాగే బోర్నపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పంపులను పరిశీలించారు. త్వరలోనే శుద్ధి చేసి నీరు అందించేలా చర్యలు చేపడుతామని జీవన్‌రెడ్డి అన్నారు. వర్షాలకు చెడిపోయిన రామోజీపేట నుంచి వీరపూర్ గ్రామాల మధ్యలో రోడ్లు, కల్వర్టులను అధికారులతో కలిసి పరిశీలించారు. మరమ్మతుకు అంచనాలు రూపొందించి తొందరగా పనులను ప్రారంభించాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొండపల్లి రవీందర్రావు, నాయకులు మహేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, ఆంజనేయులు, జలపతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

జగిత్యాల, జనవరి 2: రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో, వివక్షపై అవగాహన పెంపొందించి, తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసి ఖాళీలను భర్తీ చేస్తామన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

జాబితాపూర్ సర్పంచ్ తాత్కాలిక సస్పెన్షన్

గతంలో బుగ్గారం పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పాషా సైతం

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 2: నిధుల దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడ్డారని జాబితాపూర్ సర్పంచ్ ఏ మమతపై తాత్కాలికంగా, బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కాలంలో మహబూబ్ పాషా నిధుల దుర్వినియోగం చేశారనే కారణంతో కలెక్టర్ షేక్ యాస్మిన్ పాషా మంగళవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామ పంచాయతీలో 30రోజుల ప్రణాళికలో, మురుగు కాల్వల్లో పూడికతీత, డస్ట్ బిన్స్, కమ్యూనిటీ డస్ట్‌బిన్లల కొనుగోలు, శ్మశాన వాటిక స్థలం చదును చేయడంలో సర్పంచ్ మమత నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామానికి చెందిన మారు గంగారెడ్డి ఫిర్యాదు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దరఖాస్తుపై పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ విచారణ చేపట్టి జాబితాపూర్ గ్రామంలో రూ. 11.08 లక్షల మొత్తం గల వివిధ పనుల్లో అవకతవకలు జరిగాయని రిపోర్టు సమర్పించారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆగస్టు 31, 2023న కలెక్టర్ షోకాజ్ నోటీసును జారీ చేశారు. జాబితాపూర్ సర్పంచ్ డిసెంబర్ 6, 2023న అందజేసిన సంజాయిషీలో నిధుల ఖర్చులకు సంబంధించిన వివరణ సమంజసంగా లేకపోవడంతో జాబితాపూర్ సర్పంచ్‌ను ఆరు మాసాల పాటు సస్పెండ్ చేస్తూ మంగళవారం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా బుగ్గారం గ్రామ పంచాయతీలో పలు పనుల్లో అవకతవకలు జరిగాయని, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా బదిలీ సమయంలో రికార్డులను అప్పగించలేదని ఆ గ్రామానికి చెందిన చుక్క గంగారెడ్డి లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా, విచారణలో నిజమని తేలింది. బుగ్గారం గ్రామ పంచాయతీ సెక్రటరీగా పనిచేసి ప్రస్తు తం జగదేవ్‌పేట పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్న మహబూబ్ పాషాను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

డైరీల అందజేత

జగిత్యాల టౌన్, జనవరి 2: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి సోఫియాకు తపస్ నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్‌రావు, వొడ్నాల రాజశేఖర్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన నియామకం

మెట్‌పల్లి, జనవరి 2: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడిగా మాచర్ల సదానందం నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండబేరి నరేశ్ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు, శంకర్, లక్ష్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

CHANGE OF NAME

★I, VANCHA MAHENDER, S/o. Vancha Raji Reddy, R/o. 1-69, Deshrajpally, Ramadugu, Karimnagar, TS, Changed My Name as VANCHA MAHENDER REDDY, S/o. Vancha Raji Reddy.
NT-319315

★I, KOMMU CHANDRAIAH, S/o. Kommu Lingaiah, R/o. 5-97, Mallareddipet, Rajanna Sircilla, TS. Changed My Name as KOMMU CHANDRAM, S/o. Kommu Lingaiah.
NT-319315

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

జగిత్యాల టౌన్, జనవరి 2: విద్యార్థులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని జగిత్యాల ఆర్డీవో కే నర్సింహమూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని టీఎస్‌కేసీ విభాగానికి నూతనంగా వచ్చిన 30 కంప్యూటర్ల విభాగాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ, టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం సత్యప్రకాశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కిరాణం, జనరల్ స్టోర్ దగ్ధం

సుమారు రూ. 3 లక్షల మేర ఆస్తి నష్టం

మల్లాపూర్, జనవరి 2: మండల కేంద్రంలోని కస్తూరి సంతోష్‌కుమార్ అనే వ్యక్తికి చెందిన కిరాణం, జనరల్ స్టోర్ సోమవారం ప్రమాదవశాత్తు మీటర్ వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో దుకాణంలో ఉన్న రూ.50 వేల నగదుతో పాటు సామగ్రి, ఫర్నిచర్ తదితర వస్తువులు దహనమయ్యాయి. మంటలను గమనించిన స్థానికులు నీళ్లను చల్లి మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనలో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు సంతోష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాయికల్, జనవరి 2: అల్లీపూర్ గ్రామానికి చెందిన దాసరి మారుతి (24) అనే యువకుడు మంగళవారం తెల్లవారు జామున రాయికల్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు రాయికల్ ఎస్ఐ అజయ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అల్లీపూర్‌కు చెందిన దాసరి మారుతి ద్విచక్ర వాహనంపై తన స్నేహితుడు సింగం నరేశ్‌తో కలిసి మైతాపూర్ నుంచి అల్లీపూర్‌కు వెళ్తున్నాడు. రాయికల్‌లోని తహసీల్దార్ ఆఫీస్ మూల మలుపు దగ్గరికి వచ్చేసరికి అదుపుతప్పి ఇంటికి గల షట్టర్స్‌ని ఢీకొట్టి కిందపడ్డారు. మారుతి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మరణించాడు. అలాగే వెనుక కూర్చున్న నరేశ్‌కు తీవ్ర గాయాలు కాగా దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి తండ్రి రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రాణం తీసిన అతివేగం..

గంభీర్‌పూర్‌లో నీటి గుంటలో పడి యువకుడు మృతి

కథలాపూర్, జనవరి 2: అతివేగంగా బైక్ నడిపిన ఓ యువకుడు గంభీర్‌పూర్ గ్రామ శివారులోగల నీటిగుంతలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి మండలం పసునూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి అభిలాశ్ (21) డిసెంబర్ 31న గ్రామం నుంచి బైక్‌పై తన స్నేహితుడిని రాజలింగంపేట గ్రామంలో దించాడు. పని మీద కోరుట్ల వైపు వెళ్లాడు. అతివేగంగా బైక్ నడుపడంతో అదుపు తప్పి గంభీర్‌పూర్ గ్రామశివారులోని రోడ్డు పక్కన ఉన్న నీటిగుంతలో పడడంతో మునిగిపోయాడు. ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఎంత వెతికినా జాడ లభించలేదు. దీంతో పోలీసులకు సమాచారం తెలిపారు. మంగళవారం నీటిగుంటలో అభిలాశ్ మృతదేహం పైకి తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అభిలాశ్ తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన

జగిత్యాల టౌన్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని వైష్ణవి జూనియర్ కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఏఎస్ఐ వలీ బేగ్ మాట్లాడుతూ, మహిళల హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. కళాశాలల్లో విద్యార్థినులను వేధింపులకు గురిచేసినా, ర్యాగింగ్‌కు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670 783కు లేదా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ధర్మపురి పెట్రోల్ బంక్ వద్ద బారులు తీరిన వాహనదారులు

పెట్రోల్ బంక్‌ల వద్ద బారులు తీరిన వాహనదారులు

ట్రక్కు డ్రైవర్లు, పెట్రోల్, డీజిల్ ట్యాంకర్ల యజమాన్యాలు సమ్మె బాట పడుతున్నారనే ప్రచారంతో మంగళవారం ధర్మపురి పెట్రోల్ బంకుల వద్ద వాహనాల యజమానులు క్యూకట్టారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు నడుస్తుండగా.. కేజీవీల్ ట్రాక్టర్ల డ్రైవర్లు పెద్దపెద్ద డబ్బాల్లో ఇంధనాన్ని తీసుకెళ్లారు. మల్యాల ఎక్స్‌రోడ్, కొండగట్టు, రాజారాం గ్రామశివారులోని పెట్రోల్ పంప్‌ల వద్దకు పెట్రోల్, డీజిల్ కోసం బారులుతీరారు.
– ధర్మపురి/మల్యాల, జనవరి 2

ఎస్సారెస్పీ తూం గేట్లు ఎత్తిన గుర్తు తెలియని వ్యక్తులు

పంట పొలాలను ముంచెత్తిన నీళ్లు

పెగడపల్లి, జనవరి 2: నందగిరి గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ ప్రధాన కాల్వకు చెందిన డీ-85 తూంను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తి వేయడంతో నీళ్లు అధికంగా వచ్చి పంట పొలాలను ముంచెత్తుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు కావాలనే సాగు నీటిని అక్రమంగా కాల్వ తూంను ఎక్కువగా ఎత్తడంతో నీళ్లు పంట పొలాల్లోకి వస్తున్నాయని, వారం రోజుల నుంచి వరినాట్లు ఎక్కువ మొత్తంలో వేస్తుండడంతో, కాల్వలో నుంచి నీళ్లు అధికంగా వచ్చి పంట పొలాలను ముంచి వేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సారెస్పీ అధికారులు స్పందించి వెంటనే కాల్వ తూంను మూసి వేయాలని నందగిరి సర్పంచ్ గాజుల రాకేశ్, రైతులు కోరుతున్నారు.



పెగడపల్లి: నందగిరి సమీపంలో వృథాగా పంట పొలాల్లోకి వెళుతున్న ఎస్సారెస్పీ నీళ్లు

జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

కోరుట్ల, జనవరి 2: పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని వనజ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపింది. ఇటీవల కేరళలోని జోసెఫ్ కొడెన్ చెర్రి కోజికోడ్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరపున కేపీఎస్ విద్యార్థిని పాల్గొంది. ద్వితీయ స్థానం పొందిన తెలంగాణ జట్టులో ప్రతిభ చూపి మెడల్స్, ప్రతిభ పురస్కారం అందుకుంది. విద్యార్థినిని స్కూల్ ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేశ్, పీఈటీ శంకర్, పాఠశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

దావ వసంతను కలిసిన జడ్పీ సిబ్బంది

దావ వసంతకు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ సిబ్బంది

జగిత్యాల, జనవరి 2: జడ్పీ క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతకు సిబ్బంది, ప్రజాప్రతినిధులు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మల్యాల జడ్పీటీసీ రామ్మోహన్ రావు, జడ్పీ సీఈవో రఘువరణ్, డీఆర్డీవో పీడీ నరేశ్, పీఆర్ ఈఈ రెహమాన్, డీఈ మిలింద్, రిటైర్డ్ ఉద్యోగులు జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది ఉన్నారు. అలాగే పట్టణ స్వర్ణకార సంఘం నూతన కార్య